# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ- నెల్లూరు జిల్లా

నెం. 02/437/(12)/2025డి.పి.టి.ఓ(నెల్లూరు) జిల్లా ప్రజా రవాణా అధికారి కార్యాలయము

నెల్లూరు, తే 28. 03.2025.

## టెండరు నోటీసు

నెల్లూరు జిల్లా పరిధిలో ఈ దిగువ కనబరిచిన బస్ స్టేషన్ల నందు వ్యాపారము చేసుకొనుటకు ఉత్సాహమున్న వ్యాపారస్తులు నుండి సీల్డు కవరు టెండర్లు రాష్ట్ర రోడ్డు రవాణసంస్థ ఆహ్వానించుచున్నది. ప్రతిషాపుకు లైసెన్స్ కాలపరిమితి క్రింద తెలియపరచిన విధముగా వుండును.

1. మేజర్ " ఏ" క్లాస్ మరియు " బి" క్లాస్ బస్ స్టేషన్ నందలి క్యాంటీసులు 7 సంవత్సరములు.
2. క్యాంటీను("సి" క్లాస్ బస్ స్టేషన్), ఖాళీస్థలము/ఆఫీసు వసతులకు /స్టాల్స్/షాపులు 5 సంవత్సరములు.
3. సైకిల్ స్టాండు / స్కూటరు స్టాండు- 4 సంవత్సరములు & బ్యాంక్ ATM లకు - 5 సంవత్సరములు.

| నెం | బస్ స్టేషన్ పేరు | స్టాల్/షాపు నందు చేయవలసిన వ్యాపారము | స్టాల్ /షాపు ల వివరములు | విస్తీర్ణము | ధరావత్తు (EMD) | డిపో |
|---|---|---|---|---|---|---|
| 1 | ఆత్మకూరు సి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | పక్కా రూము నెం. 1 | 10'X9' | 5000/- | ఆత్మకూరు |
| 2 | ఆత్మకూరు సి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | పక్కా రూము నెం.2 | 10'X9' | 5000/- | ఆత్మకూరు |
| 3 | ఆత్మకూరు సి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | పక్కా రూము నెం.3 | 10'X9' | 5000/- | ఆత్మకూరు |
| 4 | కావలి బి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | పక్కా రూము నెం.7 | 10'X10'6" | 40000/- | కావలి |
| 5 | కావలి బి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | పక్కా రూము నెం.10 | 10'X10'6" | 20000/- | కావలి |
| 6 | కావలి బి-క్లాస్ | ఐస్ క్రీమ్స్, టీ, కాఫీ&చిప్స్ .వ్యాపారము | ఖాళీ స్థలము నెం.15 | 7'X10' | 80000/- | కావలి |
| 7 | జలదంకి - సి-క్లాస్ | ఫ్రూట్ జ్యూస్&కూల్ డ్రింక్స్ | ఖాళీ స్థలము నెం.2 | 10'X12' | 5000/- | కావలి |
| 8 | జలదంకి - సి-క్లాస్ | ఫ్యాన్సీ&ప్రొవిజన్స్ వ్యాపారము | ఖాళీ స్థలము నెం.3 | 10'X12' | 5000/- | కావలి |
| 9 | కొండాపురం- సి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | బస్ స్టేషన్ యార్డు | 10890 sfts | 5000/- | కావలి |
| 10 | నెల్లూరు మెయిన్-మేజర్ –క్లాస్ | వాటర్ కియోస్కో& సోడాహట్ (Resreved for SC/ST/PEBC) | పక్కా రూము నెం.16 | 9'X9'6" | 120000/- | నెల్లూరు-1 |
| 11 | నెల్లూరు మెయిన్-మేజర్ –క్లాస్ | క్లోక్ రూము | పక్కా రూము నెం.23 | 10'X10' | 90000/- | నెల్లూరు-1 |
| 12 | నెల్లూరు మెయిన్-మేజర్ –క్లాస్ | సోడా & కూల్ డ్రింక్స్ షాపు | ఖాళీ స్థలము నెం.6 | 10'X10' | 70000/- | నెల్లూరు-1 |
| 13 | నెల్లూరు మెయిన్-మేజర్ –క్లాస్ | డైరీ ప్రొడక్ట్స్ & కొకోనట్స్ వ్యాపారము | ఖాళీ స్థలము నెం.7 | 10'X10' | 55000/- | నెల్లూరు-1 |
| 14 | నెల్లూరు మెయిన్-మేజర్ –క్లాస్ | షూ మార్ట్ వ్యాపారము | ఖాళీ స్థలము నెం.8 | 10'X10' | 60000/- | నెల్లూరు-1 |

(Cont. 2)

Scanned with ACE Scanner

| నెం | బస్ స్టేషన్ పేరు | స్టాల్/షాపు నందు చేయవలసిన వ్యాపారము | స్టాల్ /షాపు ల వివరములు | విస్తీర్ణము | ధరావత్తు EMD | డిపో |
|---|---|---|---|---|---|---|
| 15 | నెల్లూరు మెయిన్- మేజర్ –క్లాస్ | ఫ్యాన్సీ&ప్రోవిజన్స్ వ్యాపారము | ఖాళీ స్థలమునెం.8A | 10'X10' | 60000/- | నెల్లూరు-1 |
| 16 | నెల్లూరు మెయిన్- మేజర్ –క్లాస్ | ఫాస్ట్ ఫుడ్స్ (శాకాహారం) | ఖాళీ స్థలమునెం.13 | 10'X15' | 320000/- | నెల్లూరు-1 |
| 17 | నెల్లూరు మెయిన్- మేజర్ –క్లాస్ | పాప్ – కార్న్ వ్యాపారము | ఖాళీ స్థలమునెం.25 | 30 sfts | 40000/- | నెల్లూరు-1 |
| 18 | నెల్లూరు మెయిన్- మేజర్ –క్లాస్ | E.5 PERSON WEIGHING MACHINES installation | ఖాళీ స్థలము | Each 1@ 3'X3' | 25000/- | నెల్లూరు-1 |
| 19 | బుచ్చి- బి-క్లాస్ | గోడౌన్/ ఏదైనా అనుమతించబడిన వ్యాపారము/ ఎరువుల గోడౌన్ | పక్కా రూము నెం. 1 | 352 sfts | 10000/- | నెల్లూరు-1 |
| 20 | బుచ్చి- బి-క్లాస్ | షూ మార్ట్ వ్యాపారము | ఖాళీ స్థలమునెం.18 | 10'X15' | 20000/- | నెల్లూరు-1 |
| 21 | బుచ్చి- బి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | ఖాళీ స్థలమునెం.28 | 10'X15' | 10000/- | నెల్లూరు-1 |
| 22 | బుచ్చి- బి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | ఖాళీ స్థలమునెం.29 | 10'X15' | 10000/- | నెల్లూరు-1 |
| 23 | బుచ్చి- బి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | ఖాళీ స్థలమునెం.35 | 10'X10' | 5000/- | నెల్లూరు-1 |
| 24 | బుచ్చి- బి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | ఖాళీ స్థలమునెం.40 | 10'X15' | 5000/- | నెల్లూరు-1 |
| 25 | బుచ్చి- బి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | ఖాళీ స్థలమునెం.45 | 10'X15' | 5000/- | నెల్లూరు-1 |
| 26 | బుచ్చి- బి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | ఖాళీ స్థలమునెం.46 | 10'X15' | 5000/- | నెల్లూరు-1 |
| 27 | బుచ్చి- బి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | ఖాళీ స్థలమునెం.47 | 10'X15' | 5000/- | నెల్లూరు-1 |
| 28 | బుచ్చి- బి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | ఖాళీ స్థలమునెం.48 | 10'X15' | 5000/- | నెల్లూరు-1 |
| 29 | PSR బస్ స్టేషన్, నెల్లూరు-A క్లాస్ | షూ మార్ట్ వ్యాపారము | పక్కా రూమునెం.7 | 7'X9"12'6" | 65000/- | నెల్లూరు-2 |
| 30 | PSR బస్ స్టేషన్, నెల్లూరు-A క్లాస్ | ఏదైనా ఆఫీసు/గోడౌన్/సూపర్ మార్కెట్/ ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | పక్కా రూము .28 (PSR బస్ స్టేషన్ లో పాత DM ఆఫీసు | 1430 sfts | 60000/- | నెల్లూరు-2 |
| 31 | ముత్తుకూరు బి-క్లాస్ | ఏదైనా బ్యాంక్ ATM | ఖాళీ స్థలము నెం.4 | 10'X13' | 20000/- | నెల్లూరు-2 |
| 32 | ముత్తుకూరు బి-క్లాస్ | ఇడ్లీ పిండి, దోస పిండి, చపాతీ, పరోటా, అప్పడాలు, రెడిమేడ్ వ్యాపారము | ఖాళీ స్థలము నెం.7 | 10'X10' | 25000/- | నెల్లూరు-2 |

(Cont.. 3)

Scanned with ACE Scanner

| నెం | బస్ స్టేషన్ పేరు | స్టాల్/షాపు నందు చేయవలసిన వ్యాపారము | స్టాల్ /షాపు ల వివరములు | విస్తీర్ణము | ధరావత్తు EMD | డిపో |
|---|---|---|---|---|---|---|
| 33 | ముత్తుకూరు బి-క్లాస్ | షోడా&కూల్ డ్రింక్స్ | ఖాళీ స్థలము నెం.19 | 10'X13' | 20000/- | నెల్లూరు-2 |
| 34 | ముత్తుకూరు బి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | ఖాళీ స్థలము నెం.20 | 10'X13' | 20000/- | నెల్లూరు-2 |
| 35 | ఉదయగిరి సి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | పక్కా రూమునెం.3 | 7'X7'6" | 10000/- | ఉదయగిరి |
| 36 | వింజమూరు సి-క్లాస్ | కార్గో పాయింట్ | పక్కా రూమునెం.1 | 7'X7'6" | 5000/- | ఉదయగిరి |
| 37 | రాపూరు సి-క్లాస్ | కార్గో పాయింట్ | ఖాళీ స్థలమునెం.3 | 10'6"X15' | 10000/- | రాపూరు |
| 38 | రాపూరు సి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | ఖాళీ స్థలమునెం.20 | 9'X15' | 10000/- | రాపూరు |
| 39 | రాపూరు సి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | ఖాళీ స్థలమునెం.23 | 10'6"X15' | 10000/- | రాపూరు |
| 40 | రాపూరు సి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | ఖాళీ స్థలమునెం.25 | 10'6"X15' | 10000/- | రాపూరు |
| 41 | రాపూరు సి-క్లాస్ | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | ఖాళీ స్థలమునెం.39 | 12'X15' | 10000/- | రాపూరు |
| 42 | కందుకూరు-బి క్లాస్ | సూపర్ కూల్ డ్రింక్స్ | ఖాళీ స్థలమునెం.1 | 10'X10' | 50000/- | కందుకూరు |
| 43 | కందుకూరు-బి క్లాస్ | న్యుడిల్స్ &ఫ్రైడ్ రైస్ | ఖాళీ స్థలమునెం.8 | 10'X10' | 20000/- | కందుకూరు |
| 44 | కందుకూరు-బి క్లాస్ | చెప్పుల షాపు | ఖాళీ స్థలమునెం.10 | 10'X10' | 20000/- | కందుకూరు |
| 45 | కందుకూరు-బి క్లాస్ | క్లోక్ రూము | ఖాళీ స్థలమునెం.12 | 8'X8' | 20000/- | కందుకూరు |
| 46 | కందుకూరు-బి క్లాస్ | బిరియాని పాయింట్ | ఖాళీ స్థలమునెం.14 | 10'X12' | 25000/- | కందుకూరు |
| 47 | కందుకూరు-బి క్లాస్ | ఫ్యాన్సీ &జనరల్ | ఖాళీ స్థలమునెం.16 | 9'X10' | 35000/- | కందుకూరు |
| 48 | కందుకూరు-బి క్లాస్ | పాప్- కార్న్ & చిప్స్ | ఖాళీ స్థలమునెం.17 | 10'X10' | 35000/- | కందుకూరు |
| 49 | కందుకూరు-బి క్లాస్ | టీ & సమోసా, బజ్జి | ఖాళీ స్థలమునెం.20 | 9'X10' | 20000/- | కందుకూరు |
| 50 | కందుకూరు-బి క్లాస్ | షోడా & కూల్ డ్రింక్స్ | ఖాళీ స్థలమునెం.21 | 10'X10' | 30000/- | కందుకూరు |
| 51 | కందుకూరు-బి క్లాస్ | ఏదైనా బ్యాంక్ ATM | ఖాళీ స్థలమునెం.22 | 6'X6' | 30000/- | కందుకూరు |
| 52 | వల్లైపేటి వారి పాళెం | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | పక్కా రూమునెం.1 | 10'X7' | 5000/- | కందుకూరు |
| 53 | వల్లైపేటి వారి పాళెం | ఏదైనా అనుమతించబడిన వ్యాపారము | పక్కా రూమునెం.2 | 10'X7' | 5000/- | కందుకూరు |

## నిబంధనలు

**1) (ఎ) ఆయా స్టాల్స్ / షాపులు, క్యాంటీన్లు, / ఫాస్టఫుడ్ సెంటర్స్ నిర్దేశించిన ఖాళీ స్థలం మొదలయిన వాటి వివరాలు, ఒక్కొక్కదానికి చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము నియమ నిబంధనలతో కూడిన టెండరు ఫారాలను అన్ని డిపో మేనేజర్ల కార్యాలయములలో ఉదయం గం. 10.30 ల నుండి సాయంత్రం 5.00 గంటల మధ్య తేది 03-04-2025 నుండి 15-04-2025 వరకు విక్రయించబడును.**

1) నెల్లూరులోని మెయిన్ బస్ స్టేషన్ షాపులకు దరఖాస్తు ధర రూ.1770/- (రూ.1500+18% GST)

2) నెల్లూరులోని PSR బస్ స్టేషన్ షాపులకు దరఖాస్తు ధర : రూ.1180/- (రూ.1000+18% GST)

3) కావలి, కందుకూరు, బుచ్చి, ముత్తుకూరు బస్ స్టేషన్లలో దరఖాస్తు ధర ఒక్కొక్కటికి రూ.885/- (రూ.750+18% GST) లు 4) మిగిలిన ప్రదేశములలోని షాపులకు ఒక్కొక్కటికి రూ.295/- (రూ.250+18% GST) చెల్లించి టెండరు దరఖాస్తులు పొందవచ్చును.

(Cont- 4)

Scanned with ACE Scanner

పూర్తి నియమ నిబంధనలు టెండరు ఫారం నందు అందజేయబడతాయి. శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఏ డిపో పరిధిలో ఉన్న షాపులకైనా టెండరు ఫారములు ఏ డిపోలో అయినా పొందవచ్చును. **కానీ టెండరు ఫారము ఖరీదును ఆయా నిర్దేశిత ధర చెల్లించాలి.**

**2).టెండరు ఫారముల అమ్మకమునకు ఆఖరు తే 15-04-2025 ది సాయంత్రం గం. 5.00 ల వరకు మాత్రమే.**

3)నిర్ణయించిన ధరావత్తు(EMD)సొమ్మును **"Accounts Officer, Public Transport Department, SPS.Nellore "** వారి పేర **డిమాండ్ డ్రాఫ్ట్** రూపంలో చెల్లించి అన్ని విధాల పూర్తి చేసిన టెండరు ఫారమునకు జతపరిచి సీలుచేసిన టెండరు ఫారాలను తే **16-04-2025** దిన మధ్యాహ్నం గం॥ 2.00 ల లోపల నెల్లూరు జిల్లా ప్రజారవాణా అధికారి వారి కార్యాలయములో ఏర్పాటు చేసిన టెండరు పెట్టెలో వేయాలి. సదరు సీలు చేసిన టెండర్లను అదే రోజు మధ్యాహ్నం గం॥ 3-00 లకు టెండరుదారుల సమక్షంలో తెరువడం జరుగుతుంది.

4) **టెండరుదారుని పాసుపోర్టు సైజు ఫోటోను టెండరు ఫారంనకు తప్పని సరిగా అతికించవలెను. టెండరు ఫారం నందు కొట్టివేతలు, సవరణలు చేయరాదు. అట్లు చేసిన యెడల సదరు టెండరుఫారం పరిశీలనకు తీసుకొనబడదు.**

5) యస్.సి, యస్.టి. మరియు ఆర్థికంగా వెనుకబడిన తరగతుల (SC/ST/PEBC) వారికి కేటాయించిన స్టాల్స్కు టెండరు దాఖలు చేయవారు సంబంధిత కులధృవీకరణ పత్రములను, ఆదాయ ధృవీకరణ సర్టిఫికేట్లను టెండరు ఫారముతో తప్పనిసరిగా జతపరచాలి.

6).**టెండరు నోటిఫికేషన్లో చెప్పబడిన వ్యాపారం కాకుండా మరియే ఇతర వ్యాపారానికి టెండరు వేసినను నోటిఫికేషన్లో చెప్పబడిన మొత్తం కంటే తక్కువ మొత్తం ధరావత్తు సొమ్ముగా చెల్లించినను, చెప్పబడిన విధానం ద్వారా కాకుండా మరియే ఇతర మార్గంలో ధరావత్తు సొమ్ము చెల్లించినను, టెందరు ఫారం అసంపూర్తిగా నింపి సమర్పించినను, సంతకం లేకుండా సమర్పించినను అట్టి టెండరు ఫారాలు పరిశీలింపబడవు. అంతేకాకుండా అటువంటి టెందరుదార్లు కట్టిన ధరావత్తు(EMD) సొమ్మును తిరిగి ఇవ్వడం జరగదు. ఈ మొత్తాన్ని సంస్థ ఖాతాకు జమచేయబడుతుంది. ఈ విషయమై ఎలాంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.**

7. టెండరులో గెలుపొందిన టెండరుదారుడు సెక్యూరిటీ డిపాజిట్ కట్టిన 15 రోజులలోగా అగ్రిమెంటు (డీడ్ ఆఫ్ లైసెన్సు) చేసుకొని వ్యాపారము ప్రారంభించవలెను. ఆ విధంగా సెక్యూరిటీ డిపాజిట్టు కట్టిన 15 రోజులలోగా అగ్రిమెంటు (డీడ్ ఆఫ్ లైసెన్సు)చేసుకొని వ్యాపారము ప్రారంభించని యెడల, సెక్యూరిటీ డిపాజిట్టు కార్పోరేషన్ ఖాతాకు జప్తు చేయబడును.

8.మేజరు, "" మరియు "బి" క్లాస్ బస్ స్టేషన్ల నందలి క్యాంటీన్ లైసెన్స్ ప్రాథమిక కాలపరిమితి 7 సం॥లు సంతృప్తికరముగా నిర్వహించిన యెడల లైసెన్స్ కాలపరిమితి తదుపరి 3 సం॥లు పొడిగించబడును. కనుక గరిష్ట లైసెన్స్ కాలపరిమితి 10 సం॥లు, మొదటి 3 సం॥లకుగాను లైసెన్స్ ఫీజు టెండరుదారుడు టెండరు ఫారములో పొందుపరచబడినది / టెండరుదారుడు టెండర్ల కమిటీతో కుదుర్చుకొని అంగీకారాన్ని తెలిపినటువంటి లైసెన్స్ ఫీజులలో ఎటువంటి మార్పు లేదు. కానీ 4 మరియు 5 సం||లు లైసెన్స్ ఫీజు 3వ సం॥ లైసెన్స్ ఫీజుకు 15% అధికముగాను, 6 మరియు 7 సం॥ల లైసెన్స్ ఫీజు 5వ సం॥వరకు లెక్కగట్టినదాని మీద 20% అధికముగాను చెల్లించవలెను. తదుపరి 8, 9, 10 సం॥లకు లైసెన్స్ ఫీజు 7వ సం॥నకు లెక్కగట్టిన దాని మీద 25% అధికముగా పరిమితిమైన 10 సం॥లకు అగ్రిమెంట్ చేసుకొనవలెను. క్యాంటీన్ లైసెన్స్ దారులు లైసెన్స్ ఫీజును ప్రతి నెల 20 తేదీ లోపల ముందుగా చెల్లించవలెను.

(cont...5)

Scanned with ACE Scanner

9. స్టాల్ / షాపు/ ఖాళీ స్థలమునకు ఇచ్చిన లైసెన్సులను ఈ క్రింది కారణములపై రద్దు చేయుటకు సంస్థకు అధికారము కలదు

a) లైసెన్సుదారుడు ఒక క్యాలెండరు సం॥లో 3 నెలలు వరుసగా కాని లేదా 3 దఫాలుగా కాని సకాలములో లైసెన్సు ఫీజు చెల్లించుటలో విఫలమైన సందర్భములో

b) లైసెన్సుదారుడు వరుసగా 90 రోజులు వ్యాపారము చేయకుండా షాపు/ వ్యాపారము మూసివేసి ఉంచిన సందర్భములో

c) లైసెన్సుదారుడు తనకు కేటాయించిన స్థలమును/ ఆవరణమును దాటి, ఇతర స్థలమును ఆక్రమించిన సందర్భములో

d) లైసెన్సుదారుడు టెండరు నోటిఫికేషన్ లేదా డీడ్ ఆఫ్ లైసెన్సు నందు నమోదు చేసిన వస్తువులు లేదా వ్యాపారమునకు సంబంధం లేని వస్తువులను అమ్మినా, వ్యాపారము చేసినా.

e) డీడ్ ఆఫ్ లైసెన్సు నందలి నియమ నిబంధనలను ఉల్లంఘించిన పక్షములో.

10. బస్ స్టేషన్లో నందలి సైకిల్, స్కూటర్ స్టాండు నందు పార్కింగ్ చార్జీలు స్థానికముగా వున్న ధరల కనుగుణముగా టెండర్ కమిటి అంగీకారముతో వసూలు చేయవలయును

11. సైకిల్ / స్కూటర్ స్టాండు, క్యాంటీన్, ఫాస్ట్ఫుడ్స్ సెంటర్ లందు లైసెన్సుదారుడు వినియోగదారుల నుంచి టెండరు కమిటి నిర్ణయించిన ఛార్జీలను మాత్రమే వసూలు చేయవలెను. ప్రభుత్వము నిర్దేశించిన GST విధానము ప్రకారము ప్రతి లైసెన్స్ దారుడు సదరు GST/ సర్వీస్ ట్యాక్సు లైసెన్సుదారుడే భరించవలెను.

12. (ఎ) **టెండరు ఫారం బదిలీ చెల్లదు. టెండరు ఫారం ఎవరిపేరు మీద కొంటారో వారు మాత్రమే టెండరులో పాల్గొనవలెను. ఈ నిబంధనను అతిక్రమించియెడల సదరు టెండరును చెల్లుబడికాని టెండరుగా పరిగణించి తిరస్కరించబడును.అంతేకాక రూ. 10,000 లు కాని, లేదా EMD లో 20% మొత్తము కాని, రెండింటిలో ఏదితక్కువో దానిని అపరాదరుసుముగా సంస్థ ఖాతాకు జమ చేయబడును.**

13. లైసెన్సుదారులు ధరల పట్టికను తగు ప్రదేశములో ప్రయాణీకులు/ వినియోగదారుల సమాచారము కొరకు ఏర్పాటు చేయవలెను. ధరల పట్టికలో ఏమైనా మార్పులు / చేర్పులు చేయుటకు ఏ.పి.యస్.ఆర్.టి.సి. అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందవలెను (ఎ) MRP రేట్ల కన్న ఎక్కువ వసూలు చేసిన యెడల 1000/- రూ॥ మొదటి సారి 2000/- రూ॥ రెండవసారి పెనాల్టిగా విధించ బడును. మూడవసారి అతిక్రమించిన యెడల సదరు స్టాల్ లైసెన్స్ రద్దు చేయబడును.

14. లైసెన్సుదారులు (క్యాంటీన్, బేకరీ, ఫాస్ట్ ఫుడ్ మొ॥) తాము విక్రయిస్తున్న ఆహార పదార్థములయొక్క ధరలు వాటి పరిమాణములు తదితర వివరములను వినియోగదారుల సౌకర్యార్థమై విధిగా పట్టిక రూపములో ప్రదర్శించ వలెను.

15. ఆహార పదార్థములతో నిర్దేశించిన వ్యాపారము చేయు క్యాంటిన్ / ఫాస్ట్ఫుడ్స్ / రెస్టారెంట్స్ / బిరియాని సెంటర్ వారు తప్పని సరిగా వ్యర్థపదార్థములను వేయుటకు ఒకటి లేక అంతకుమించి అవసరమగు సైజులలో డస్ట్బిన్లు ఏర్పరచవలెను. మరియుప్రతి షాపు దారుడు తమ షాపు నుండి వెలువడు వ్యర్థపదార్థములను మున్సిపాలిటీ/ పంచాయతి వారు నిర్దేశించిన ప్రదేశములలో మాత్రమే వేయవలెను.

16. **ఒకేరకమైన వ్యాపారమును ఒకేబస్టాండు నందు ఎంతమందికైనను మంజూరుచేయు అధికారము సంస్థకు కలదు.**

17. ఖాళీ స్థలముల యందలి లైసెన్స్ దారులు తమకు కేటాయించిన స్థలములయందు **తాత్కాలిక నిర్మాణములతో మాత్రమే షాపులను సంబంధిత అధికారుల అనుమతితో నిర్మించుకోవాలి. ఎటువంటి పక్కానిర్మాణము చేయరాదు.**

18.**ప్రభుత్వము/మున్సిపాలిటి/కార్పొరేషన్/పంచాయితి మరియు స్థానిక సంస్థలు విధించు ప్రాపర్టి ట్యాక్స్ మరియు ఇతర ఏ రకమైన ట్యాక్స్ లైనను లైసెన్స్ దారుడే భరించవలెను.**

(cont-- 6)

Scanned with ACE Scanner

19. లైసెన్స్ దారుడు, తన షాపు / స్టాల్ నందు నిషేధిత (Banned & Prohibited Items) ను అమ్మరాదు. సదరు నిషేధిత వస్తువులు (బీడీ, సిగరెట్, పొగాకు ఉత్పత్తులు, లిక్కర్ సంభంధిత వస్తువులు) విక్రయించిన లేదా షాపునందు కలిగివుండిన సదరు షాపు లైసెన్సు రద్దు చేసి సెక్యూరిటీ డిపాజిట్టును జప్తు చేయబడును.

20. ఏదైనా బ్యాంకు ATM (ఆటోమ్యాటిక్ టెల్లర్ మిషన్స్ నిర్వహించుకొనుటకు లైసెన్స్ కాల పరిమితి 5సంవత్సరములు. టెండరు కమిటితో ఒప్పందములో నిర్ణయించిన లైసెన్స్ ఫీజు మీద ప్రతి సంవత్సరము 15% అధికముగా చెల్లించవలెను. ATM పొందిన బ్యాంకు వారు 6 నెలల అత్యధిక లైసెన్స్ ఫీజుకు సమానమగు మొత్తమును సెక్యూరిటీ డిపాజిట్టుగాను మరియు మొదటి నెల లైసెన్స్ ఫీజును GST తో కలిపి చెల్లించి అగ్రిమెంటును చేసుకొనవలెను.

21. లైసెన్స్ దారులు తమకు కేటాయించిన పక్కా రూము/ఖాళీ స్థలములయందు పై భాగమున ఎటువంటి నిర్మాణము చేయరాదు.

22. సైకిల్ మరియు స్కూటర్ స్టాండ్, డార్మెటరీ, డీలక్స్ లాంజ్, క్లోక్‌రూమ్ పొందిన టెండరుదారులు వినియోగదారుల భద్రత కొరకు వీలైనన్ని C.C. కెమేరాలను తమ సొంతఖర్చుతో అమర్చవలెను.

23. లైసెన్స్ దారులు లైసెన్స్ ఫీజు, ఎలక్ట్రికల్ చార్జీలు, వాటర్ చార్జీలు మీద GST తో కలిపి చెల్లించవలెను.

24. లైసెన్స్ దారులు తమకు విధించిన అపరాధ రుసుము (పీనల్ ఇంట్రస్ట్) పైన GST చెల్లించవలెను.

25. ఏ టెండరునైనా ఎటువంటి దశలోనైనా ఏ కారణము చూపించకనే తిరస్కరించే అధికారము సంస్థకు కలదు.

**26. టెండరు పొందిన లైసెన్స్ దారులు తమ ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్బుక్ మొదటి పేజి, పాన్ కార్డు, GST, TAN సర్టిఫికేట్ల జెరాక్స్ కాపీలను మరియు నామినీ పేరును తప్పని సరిగా అందజేయవలెను.**

27. ఏదైనా అనుమతించిన వ్యాపారమునకు టెండరు వేయువారు, పక్కన ఆనుకొని ఉన్న షాపులోని వ్యాపారములను వేయరాదు.

28. క్యాంటిన్ / ఫాస్ట్ ఫుడ్స్ వ్యాపారదారులు వారు విక్రయించు ఆహార పదార్ధముల రేట్లపై 25% తగ్గించి APS RTC సిబ్బందికి అమ్మవలెను.

29. టెండరుదారుని తరపున టెండర్లలో పాల్గొనే వ్యక్తి, టెండరుదారుని వద్ద నుంచి **ఆధరయిజేషను లెటరు** తీసుకొని రావలెను.

30. సైకిల్ / స్కూటర్ స్టాండు వ్యాపారస్థులు ప్రభుత్వము వారు విధించు **INCOME TAX** ను లైసెన్స్ ఫీజుతో పాటుగా చెల్లించవలెను.

31. **A.P.S.R.T.C/APPTD** ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులు టెండర్ల యందు పాల్గొనుటకు అనర్హులు.

32. లైసెన్సు కాల పరిమితి 1 **సంవత్సరము నుండి 5 సంవత్సరములు కలిగిన స్టాల్స్ కు అగ్రిమెంట్ పూర్తి కాలమునకు సంబంధించి సరాసరి వార్షిక అద్దె మీద 2 % స్టాంపు డ్యూటీ చెల్లించి అగ్రిమెంట్ చేసుకోవలెను.**

**33. ఏదైనా బ్యాంకు ATM కొరకు** టెండర్ల యందు పాల్గొనుటకు, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వారిచే గుర్తింపు పొందిన బ్యాంకులు/సంస్థలు వారు మాత్రమే పాల్గొనవలెను.

34. **PERSON WEIGHING MACHINES** కాంట్రాక్ట్ పీరియడ్ కాల పరిమితి 3సంవత్సరములు. టెండరు కమిటితో ఒప్పందములో నిర్ణయించిన లైసెన్స్ ఫీజు మీద ప్రతి సంవత్సరము 10% అధికముగా చెల్లించవలెను. **PERSON WEIGHING MACHINES** కాంట్రాక్ట్ పొందినవారు 6 నెలల అత్యధిక లైసెన్స్ ఫీజుకు సమానమగు మొత్తమును సెక్యూరిటీ డిపాజిట్టుగాను మరియు మొదటి నెల లైసెన్స్ ఫీజును GST తో కలిపి చెల్లించి అగ్రిమెంటును చేసుకొనవలెను.

ఎం. మురళీబాబు

**జిల్లా ప్రజా రవాణా అధికారి**

**నెల్లూరు.**

Scanned with ACE Scanner